ప్రకాశం జిల్లా తేది:26.09.2025

**భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు., ఐ.పి.ఎస్ గారు**

**జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున పోలీస్ అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలి:జిల్లా ఎస్పీ గారు**

**నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద పికెట్స్ లను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ గారు**

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైందని, ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేసి, ఏ ఆపద వచ్చినా తక్షణ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు.

సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా ఆయా ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు లేక తుఫాన్ షెల్టర్ కు వెళ్ళాలని సూచించారు.

జిల్లాలోని పలు ప్రాంతాలలో ఈదురు గాలులకు రోడ్లపై విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించడం, ట్రాఫిక్ ను మరలించి ప్రయాణాలకు అంతరాయం కలగకుండా చేయడం, ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వాగులు వంకలు నిండిన గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉధృతంగా ప్రవహించే నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని, ప్రయాణించేందుకు అనువుకాని మార్గాల్లో, నీట మునిగిన రహదారుల వద్ద పికెట్స్ లను ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలని, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరమని, ఎవరూ వాటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లి ప్రమాదం కొనితెచ్చుకోవద్దని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రం, వాగులు, చెరువుల ప్రాంతాలలో చేపలు పట్టుటకు వెళ్లరాదని సూచించారు.

ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు పిడుగులు పడే అవకాశం ఉన్నందున, చెట్ల కింద ఉండకుండా అప్రమత్తంగా ఉండాలి. వీలైతే చెట్ల వద్దకు మరియు ఇంటి నుండి బయటికి రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

**అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ *112*కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ *9121102266* లేదా  సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.**

